ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 04.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆథిత్యమిస్తున్న బ్రిక్స్ ప్రధాన న్యాయమూర్తుల ఫోరం సదస్సు ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమైంది.

2. విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు 2026 పై ప్రభుత్వం 31 మంది సభ్యులతో కూడిన సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసింది.

3. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

4. చైనా మాస్టర్స్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ లో భారత్ కు చెందిన కిడాంబి - శ్రీకాంత్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించారు.

--------------------------------

**BRICS- CHIEF JUSTICE FORUM**

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆథిత్యమిస్తున్న బ్రిక్స్ ప్రధాన న్యాయమూర్తుల ఫోరం సదస్సు ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభమైంది. ఈ సదస్సుకు బ్రిక్స్ సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాల నుండి ప్రధాన న్యాయమూర్తులు, సుప్రీంకోర్టు అధ్యక్షులు, సీనియర్ న్యాయ ప్రతినిధులు హాజరయ్యారు. ఈరోజు భారత ప్రధాన న్యాయమూర్తి సూర్య కాంత్ - రష్యా, చైనా, ఈజిప్ట్, ఇండోనేషియా, యూఏఈ, బెలారస్, కజకిస్తాన్, దక్షిణాఫ్రికా, ఇరాన్, ఉజ్బెకిస్తాన్ దేశాల నుండి వచ్చిన న్యాయ ప్రతినిధుల బృందాల అధిపతులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు. పరస్పర న్యాయపరమైన అంశాలపై ప్రత్యక్ష సంభాషణలు

జరపడానికి, పాల్గొనే దేశాల న్యాయవ్యవస్థల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ సమావేశాలు దోహదపడతాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ వేదికలో, న్యాయం అందించే విధానం, అంతర్జాతీయ వివాదాల పరిష్కారం, సాంకేతికత, సుస్థిర అభివృద్ధికి సంబంధించిన సమకాలీన అంశాలపై - చర్చించుకోవడానికి, అభిప్రాయాలను పంచుకోవడానికి ఇదొక మంచి వేదికగా ఉపయోగపడుతుంది.

**NSD**

---------------------------

**GOVT- FCRA COMMITTEE**

విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు 2026 పై ప్రభుత్వం 31 మంది సభ్యులతో కూడిన సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి లోక్‌సభ ఎంపీ సంజయ్ జైస్వాల్ నాయకత్వం వహిస్తారు. ఈ కమిటీలో లోక్‌సభ నుండి భర్తృహరి మహతాబ్, తేజస్వి సూర్య, నిషికాంత్ దూబే, ఎ. రాజా, సుప్రియా సూలే ఉన్నారు. రాజ్యసభ నుండి హర్షవర్ధన్ శ్రింగ్లా, సంజయ్ కుమార్ ఝా, ప్రఫుల్ పటేల్, మేనకా గురుస్వామి ఉన్నారు. విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు 2026ను మరింత పరిశీలన నిమిత్తం సంయుక్త పార్లమెంటరీ కమిటీకి సిఫారసు చేయడానికి పార్లమెంటు ఉభయసభలు ఆగస్టు 12న ఆమోదం తెలిపాయి.

**NSD**

---------------------------

**ISRO -SATELLITE**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ - ఇస్రో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి GSLV-F17 రాకెట్ ద్వారా EOS-05 భూ పరిశీలన ఉపగ్రహాన్ని ఈ తెల్లవారుజామున విజయవంతంగా ప్రయోగించింది. ప్రయోగం జరిగిన సుమారు 18 నిమిషాల తర్వాత 2 వేల 367 కిలోల బరువున్న ఉపగ్రహాన్ని దాని నిర్దేశిత సబ్-జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టినట్లు ఇస్రో తెలిపింది. EOS-05

అనేది ఒక అత్యాధునిక భూ పరిశీలన అంతరిక్ష నౌక, జియోసింక్రోనస్ కక్ష్యలో ప్రవేశపెట్టిన భారతదేశపు మొట్టమొదటి ఇమేజింగ్ ఉపగ్రహం.

ఈ ఉపగ్రహం అందించే డేటా - వ్యవసాయం, సహజ వనరుల పర్యవేక్షణ విపత్తు నిర్వహణ వంటి రంగాలలోని అనువర్తనాలకు తోడ్పడుతుంది. ఇది విపత్తుల సమయంలో సకాలంలో సమాచారాన్ని అందిస్తుంది. అత్యవసర పరిస్థితులను ప్లాన్ చేయడానికి, స్పందించడానికి అధికారులకు సహాయపడుతుంది. భారతదేశపు భూ పరిశీలన సామర్థ్యాలను ఈ మిషన్ మరింత బలపరుస్తుందని, భూ పరిశీలన సేవలందించడంలో మెరుగుదల తీసుకొస్తుందని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ తెలిపారు.

**S/B – V. NARAYANAN**

**NSD**

---------------------------

**PM - JITENDRA -RAJNATH GSLV-F17 LAUNCH**

ఈ ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయవంతమైన ప్రయోగం భారతదేశ అంతరిక్ష రంగానికి ప్రత్యేకత తెచ్చిపెట్టే నైపుణ్యం, ఆవిష్కరణలు, పెరుగుతున్న సామర్థ్యాలకు అద్దం పడుతోందని పేర్కొన్నారు. ఇది ఇస్రో సాధించిన అద్భుతమైన విజయం, దేశానికి ఒక గర్వకారణమైన క్షణమని అన్నారు.

ఈ ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావడం పట్ల సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రశంసించారు. ఇది విజిబుల్, మల్టీ-స్పెక్ట్రల్, హైపర్‌స్పెక్ట్రల్ బ్యాండ్‌లలో అధునాతన ఇమేజింగ్‌ను అందజేస్తుందని తెలిపారు.

ఈ ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావడం పట్ల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. ఈ ఉపగ్రహం భారతదేశపు భూ పరిశీలన సామర్థ్యాలను మరింత బలపరుస్తుందని, దేశ అంతరిక్ష కార్యక్రమ పెరుగుతున్న అధునికతను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**JANMASHTAMI**

దేశవ్యాప్తంగా ఈరోజు కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. గోకులం, బృందావనంలో ఆయన బాల్యానికి సంబంధించిన ఘట్టాలను ప్రతిబింబించే దృశ్యాలతో ఆలయాలు, ఇళ్లను అందంగా అలంకరించారు. శ్రీకృష్ణుని నగరమైన మధురా బృందావనంలో ఈరోజు రాత్రి జరిగే వేడుకల కోసం సర్వాంగ సుందరంగా అలంకరించారని మా ప్రతినిధి తెలియజేశారు. ఈరోజు మధురలో జరిగే జన్మాష్టమి వేడుకల్లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొంటారు. దేశ విదేశాల నుండి తరలివస్తున్న భారీ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నగరంలో విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

**NSD**

---------------------------

**PREZ VP PM JANMASHTMI**

జన్మాష్టమి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుని జీవితం, బోధనలు భారతదేశ సాంస్కృతిక, తాత్విక వారసత్వానికి కొత్త జీవాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.

సత్యం, ధర్మం, కర్తవ్యం, సత్ప్రవర్తన మార్గంలో నడవడానికి శ్రీకృష్ణుని జీవితం, ఆయన సందేశాలు మానవాళికి స్ఫూర్తినిస్తాయని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు.

శ్రీకృష్ణుని దివ్య సందేశాలలో నిస్వార్థ కర్మకు సంబంధించి స్ఫూర్తి నిక్షిప్తమై ఉందని, ఇది నిరంతరం మానవాళికి మార్గదర్శనం చేస్తూనే ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**GOYAL- AUTOMOTIVE INDUSTRY**

ఆటోమొబైల్ పరిశ్రమను స్థానికంగా మరింత పటిష్టం చేయాలని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన 66వ సొసైటీ ఆఫ్ ఇండియన్

ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరర్స్ - SIAM వార్షిక సదస్సునుద్దేశించి ప్రసంగిస్తూ మంత్రి... ఆటో మొబైల్ ఎగుమతులను విస్తరించాలని, ప్రపంచ మార్కెట్లకు సేవ చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**NSD**

---------------------------

**BADMINTON**

షెంజెన్‌లో జరుగుతున్న చైనా మాస్టర్స్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఈరోజు పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో భారత్ కు చెందిన కిదాంబి శ్రీకాంత్ హాంకాంగ్‌కు చెందిన లీ చుక్ తో తలపడుతారు. భారతదేశపు టాప్ పురుషుల డబల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించారు. మహిళల సింగిల్స్‌లో తన్వి శర్మ రౌండ్ ఆఫ్ 16లో జపాన్‌కు చెందిన టోమోకా మియాజాకి చేతిలో మూడు గేమ్‌ల పోరులో ఓడిపోయి టోర్నమెంట్ నుండి నిష్క్రమించారు.

**NSD**

---------------------------

**IMD WEATHER**

మధ్యప్రదేశ్‌లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే అస్సాం, మేఘాలయ, బీహార్, రాజస్థాన్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఉత్తరాఖండ్, సిక్కింలలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. జమ్ము-కశ్మీర్-లద్దాఖ్-గిల్గిత్-బాల్టిస్తాన్, ముజఫరాబాద్‌లలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని తెలిపింది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉందని తెలిపింది. అండమాన్ నికోబార్ దీవులు, కర్ణాటక,

పశ్చిమ బెంగాల్, తెలంగాణలలో కూడా ఈ రోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది.

**NSD**

**--------------------------**

**NASHA MUKT PLEDGE**

నషా ముక్త్ భారత్ అభియాన్ 6వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెలలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జాతీయ సామూహిక ప్రతిజ్ఞ నిర్వహిస్తారు. భౌతిక, ఆన్‌లైన్ భాగస్వామ్యం ద్వారా 10 కోట్లకు పైగా పౌరులను సమీకరించడం ఈ ప్రతిజ్ఞ ముఖ్య ఉద్దేశం.

**NSD**

**--------------------------**

**SANJIO DP-I 04.09.2026**

**REV BRICS- CHIEF JUSTICE FORUM**

BRICS Chief Justices' Forum is underway in New Delhi from today, bringing together Chief Justices, Presidents of Supreme Courts and senior judicial representatives from BRICS Member States and Partner Countries. The Supreme Court of India is hosting this forum. On the opening day, Chief Justice of India Surya Kant will hold bilateral meetings with heads of judicial delegations from Russia, China, Egypt, Indonesia, the UAE, Belarus, Kazakhstan, South Africa, Iran and Uzbekistan. The meetings will act as a direct interaction and discussions on matters of mutual judicial interest, while further strengthening engagement and cooperation among the participating judiciaries.

**The three day forum serves as a platform for participating judiciaries to discuss contemporary issues concerning justice delivery, international dispute resolution, technology and sustainable development, while facilitating an exchange of views among judicial leaders**.

**<><>AMAN/1158**

**TRIPTI::JRS** **MP-I**
**04.09.2026**

**MORN. ISRO -SATELLITE**

The Indian Space Research Organisation has successfully launched the EOS-05 Earth observation satellite aboard the GSLV-F17 rocket from the Satish Dhawan Space Centre at Sriharikota in Andhra Pradesh early this morning. More from our correspondent:

**(V/C- ALLU MURALI)**

The rocket lifted off from the Second Launch Pad at 2:55 AM today, following a smooth 27-hour countdown. ISRO said the 2,367-kilogram satellite was placed in its intended Sub-Geosynchronous Transfer Orbit about 18 minutes after lift-off. EOS-05 is a state-of-the-art Earth observation spacecraft and India's first imaging satellite to be placed in a geosynchronous orbit. It is designed to provide frequent, near-real-time imagery of large areas, strengthening India's capability to monitor the Earth. The satellite's data will support applications in agriculture, natural resource monitoring and disaster management. It can provide timely information during disasters and help authorities plan and respond to emergencies. ISRO Chairman V. Narayanan said the mission will further strengthen India's Earth observation capabilities and improve the delivery of Earth observation services. The mission also demonstrates India's growing capability in indigenous launch vehicle technology.***Allu Murali, Akashvani News.***

**ALLU MURALI, VIJAYAWADA/MAIL/0724**

**SANJIO** **DP-04.09.2026**
**PREZ VP PM JANMASHTMI**

**President Droupadi Murmu, Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi have extended their greetings on the occasion of Janmashtami.** In a social media post, President Murmu said that the life story and messages of Lord Shri Krishna infuse vitality into Indian culture and philosophy. She urged everyone to embrace the ideals of Lord Shri Krishna and continuously work towards building an inclusive and Viksit Bharat.

**Vice President C P Radhakrishnan said that the life and message of Lord Krishna inspire humanity to walk the path of truth, righteousness, duty, and virtuous conduct. He urged the citizens to resolve to imbibe the eternal teachings of Lord Shri Krishna in their lives and contribute to strengthening unity, peace, and harmony in society.**

Prime Minister Narendra Modi said that in the divine messages of Lord Shri Krishna lies the profound inspiration for selfless action, which has continuously guided humanity. He wished that the sacred occasion, dedicated to the devotion and worship of Lord Shri Krishna infuses positive energy and strength into everyone's life.

**BHANU/SAMARTH/1002**

**SANJIO DP-I 04.09.2026**
**PM - JITENDRA GSLV-F17 LAUNCH**

Defence Minister Rajnath Singh has commended the successful launch of GSLV-F17 carrying EOS-05, India's first-ever imaging satellite from Geosynchronous orbit. In a social media post, Mr Singh said that EOS-05 strengthens India's Earth-observation capabilities and reflects the growing sophistication of its space programme. He added that the expanding partnership between ISRO and Indian industry is giving greater scale to innovation, strengthening indigenous capabilities and opening new frontiers for its space ambitions. The Defence minister further said that under the visionary leadership of Prime Minister Narendra Modi the country is steadily building a progressive, self-reliant and globally competitive space ecosystem.

**<><>SAMARTH/BHANU/1053**

**TRIPTI MP-I**
**04.09.2026**
**JITENDRA SINGH ISRO**

Science and Technology Minister Dr Jitendra Singh has lauded the

successful launch of GSLV-F17 carrying EOS-05. In a social media post, the Minister said that EOS-05 is a state-of-the-art Earth Observation satellite and India's first imaging satellite from Geosynchronous Orbit, enabling advanced imaging across visible, infrared, multi-spectral and hyperspectral bands. He added that with the visionary leadership of Prime Minister Narendra Modi, India's space capabilities continue to scale new heights, strengthening our position as a global space power.

**<><>BHANU/0820**

**TRIPTI MP-1**

**04.09.2026**

**GOVT- FCRA COMMITTEE (with VC)**

The Government has constituted a 31-member Joint Parliamentary Committee on Foreign Contribution (Regulation) Amendment Bill, 2026. Lok Sabha MP Sanjay Jaiswal will head the joint panel to examine the amendment bill. We have a report.

**(V/C BHANU in MAIL)**

Prominent names from Lok Sabha in the committee include Bhartruhari Mahtab, Tejaswi Surya, Nishikant Dubey, A. Raja and Supriya Sule . From Rajya Sabha, Harsh Vardhan Shringla, Sanjay Kumar Jha, Praful Patel and Menaka Guruswamy are in the committee. Both Houses of Parliament on 12th August gave their approval for referring the Foreign Contribution (Regulation) Amendment Bill, 2026, to the Joint Parliamentary Committee for further scrutiny. The bill aims to further amend the Foreign Contribution (Regulation) Act, 2010. The objective of the Bill is to make the use of foreign contributions more transparent and accountable.

**<><>AMAN/BHANU/0628**

**TRIPTI MP-I**

**04.09.2026**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange color warning for heavy to very heavy rainfall over Madhya Pradesh today. The Met Department also predicted heavy rainfall along with thunderstorms and

lightning over Assam, Meghalaya, Bihar, Rajasthan, Nagaland, Manipur, Mizoram, Tripura, Uttarakhand and Sikkim today. Similar conditions are expected to prevail over Jammu-Kashmir-Ladakh-Gilgit-Baltistan and Muzaffarabad. Meanwhile, thunderstorms and lightning are also expected over Delhi, Haryana, Chandigarh, Himachal Pradesh, Punjab, West Bengal, West Uttar Pradesh, Arunachal Pradesh, Andhra Pradesh and North Interior Karnataka. The IMD said Andaman and Nicobar Islands, South Interior Karnataka, Sub Himalayan West Bengal and Telangana are also likely to witness thunderstorms and lightning during the day.

**<><>BHANU/0822**

**TRIPTI MP-I**
**04.09.2026**
**PM EOS-5 ISRO**

Prime Minister Narendra Modi has commended the successful launch of GSLV-F17 carrying EOS-05, India’s first-ever imaging satellite from Geosynchronous orbit. In a social media post, Mr Modi called the successful launch a reflection of the excellence, innovation and growing capabilities that define India’s space sector. The Prime Minister said that the growing partnership between ISRO and Indian industry is adding new strength and scale to country's space programme and expanding India’s capabilities across the entire space ecosystem. He also termed it an outstanding achievement by ISRO and a proud moment for the nation.

**<><>BHANU/0805**

**BADMINTON**

In badminton, India’s ace shuttler Kidambi Srikanth will take on Hong Kong’s Lee Cheuk Yiu in the Men’s Singles Quarterfinals at the China Masters Super 750 in Shenzhen today. Srikanth defeated world No. 9 Victor Lai of Canada, 21-18, 21-19 yesterday.

India’s top Men’s Doubles pair of Satwiksairaj Rankireddy and Chirag Shetty progressed to the quarterfinals. They overcame a mid-match wobble to beat French brothers Christo and Toma Junior Popov 21-15 22-24 21-9.

However in Women's Singles, teenager Tanvi Sharma bowed out in the Round of 16 after a three-game loss to Japan’s Tomoka Miyazak. Dhruv Kapila and Tanisha Crasto were also eliminated from Mixed Doubles.